# వైభవంగా నవరాత్రి ఉత్సవాలు


నారాయణపేటలో అంబాభవాని ఆలయంలో మహిషాసురమర్దిని అలంకరణలో...


నారాయణపేటలో దుర్గాదేవిగా అశోక్‌నగర్ మాలాంబికాదేవి


మద్దూరులో అమ్మవారి పల్లకీ సేవలో పాల్గొన్న మహిళలు

**నారాయణపేట రూరల్:** దసరా శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా ఎనిమిదవరోజు అమ్మవారు దుర్గా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం పట్ట ణంలోని ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలుచేసి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా పట్టణం లోని సరాఫ్‌బజార్ బసవేశ్వర ఆలయం వద్ద గౌరీశంకరగాన కళాబృందం చేత సంగీత విభావరి ఎంతో అలరించింది.

**నారాయణపేట:** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రూప్ బ్యూటీ సీక్రెట్స్ పేట వారి ఆధ్వర్యంలో స్మాష్ స్పోర్ట్స్ ఎరీనాలో నిర్వహించిన దాం డియాలో మహిళలు, చిన్నారులు సాంప్రదాయ వేషధారణలతో ఉత్సాహంగా నృత్యాలు చేశారు. అనంతరం ఉత్తమ అవార్డును నిర్వాహకులు ప్రదానం చేశారు.

**ధన్వాడ:** మండల కేంద్రంలోని పలు మండపాల్లో ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మారుతీనగర్ కాలనీలోని ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహాన్ని అష్టాలక్ష్మీగా అలంకరించి పూజలు నిర్వహించారు.

**మక్తల్:** దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలో కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆది వారం వాసవీమాతగా అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు. అనంతరం దంపతులు కూర్చొని హోమం నిర్వహించారు. మహిళలు అమ్మవారికి ప్రత్యేక్యక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

**దామరగిద్ద:** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మం డల కేంద్రంలోని నగరేశ్వర ఆలయంలో ఆదివారం వాసవీ కన్యాక పరమేశ్వరీ అమ్మవారిని మహా భద్ర కాళీఅమ్మవారి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలు సాము హిక అర్చన పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**ఊట్కూరు:** శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భం గా ఊట్కూరు, బిజ్వార్, పెద్దజట్రం తదితర గ్రామాల్లో ఆదివారం భవానిమాతకు ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ఈశ్వర్‌మందీర్ వద్ద లయ న్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజ్వార్‌లోని త్రయంబక క్షేత్రంలో దుర్గా హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆది త్యపరాశ్రీ, ఎల్కోటి జనార్ధన్‌రెడ్డి, భక్తులు శంకర్, జయప్రకాష్, హన్మంతు, వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మరికల్:** మండలంలోని రాకొండ, మరికల్, అప్పం పల్లి, ఇబ్రహీంపట్నం, మాదావరం, వెంకటాపూర్,


ఉట్కూర్‌లో అమ్మవారి పూజలో పాల్గొన్న భక్తులు

ఎలిగండ్ల, పస్పుల తదితర గ్రామాల్లో ఆదివారం బీఆర్‌ఎస్ అభ్యర్థి రాజేందర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు గాదం మల్లేష్, రఘు, రాజేశ్వర్‌రెడ్డి, నరహరి, తిరుప తయ్య, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, రాజేష్, రాజులయ్య పాల్గొన్నారు.

**మద్దూరు:** దేవినవరాత్రుల్లో భాగంగా స్థానిక కన్య కాపరమేశ్వరీ ఆలయంలో ఆదివారం వాసవీ మాత దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం మహిళలు అమ్మవారికి సాముహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అలాగే మండలంలోని యువజన సం ఘాల ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన దుర్గమాత మం డపంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ప్రత్యేక పూజలనంతరం భక్తులకు అన్నదానం నిర్వ హించారు.ఆయా కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సుజేంద్రశెట్టి, విజ య్, రాజయ్య, నాగులు, కృష్ణయ్య, చంద్రశేఖర్, బీమాశంకర్, శివశంకర్, విజయ్, రవికుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.


దామరగిద్ద మండలంలో అమ్మవారి పూజలో పాల్గొన్న మహిళలు


ధన్వాడలో అష్టలక్ష్మి దేవిగా అమ్మవారు



పేటలో ప్రియాల్ లాహోటికి ఉత్తమ అవార్డును అందజేస్తున్న నిర్వాహకులు


నారాయణపేటలో శక్తిపీఠంలో దుర్గాహోమం

# ఘనంగా బతుకమ్మ సంబరాలు


మాగనూర్‌లో బతుకమ్మ ఉత్సవాల్లో యువతులు


పేటలో శాతవాహన కాలనీలో బతుకమ్మకు పూజలు చేస్తున్న మహిళలు

**నారాయణపేట రూరల్:** బతుకమ్మ వేడుకలు జిల్లా కేంద్రంలో ఆదివారం ఉత్సాహంగా కొనసాగాయి. 8వ రోజు వివిధరకాల పూలతో బతుకమ్మను అలం కరించి, పసుపుతో గౌరమ్మను చేసి ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యంగా మహంకాళివీధి, పాండురంగ స్వామి కాలనీ, సరాఫ్‌బజార్, పత్తిబజార్, పర్మా రెడ్డికాలనీ, శివలింగేశ్వరదేవాలయం, సత్యసాయ కాలనీ, శాతవాహనకాలనీ, బాపూనగర్, అశోక్‌న గర్, ధూల్‌పేటలలో మహిళలు ప్రత్యేక వేశాధార ణతో బొడ్డెమ్మలు వేస్తూ, దాండియా ఆడి అలరిం చారు. అనంతరం కొండారెడ్డిపల్లి చెరువులో నిమ జ్జనం చేశారు.

**కోస్గి:** పట్టణంలో ఆదివారం బతుకమ్మ సంబరా లను పలు కాలనీలకు చెందిన మహిళలు, యువతు లు తీరొక్క పూలతో అందంగా అలంకరించి కోలా టాలు, బతుకమ్మ పాటలు, సాంస్కృతిక కార్యక్ర మాలతో బతుకమ్మలను ఊరేగించారు. రామా లయం చౌరస్తా, గొల్లబావి చౌరస్తాలో ఆడిపాడారు. అనంతరం తోగపూర్ గ్రామ పరిధిలోని దండం చెరువులో నిమజ్జనం చేశారు.

**మాగనూర్:** మండలంలోని శివాలయం వద్ద ఆది వారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహిం చారు. గ్రామస్తులు కాలనీలోని మహిళలు, యువ తులు బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి, సాంప్రదా య దుస్తులు ధరించి ఆటపాటలతో అలరించారు. బతుకమ్మ ఉత్సవాలను చూసేందుకు గ్రామస్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. అనంతరం బతు కమ్మలను పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు.

**ధన్వాడ:** మండల కేంద్రంలోని దత్తత్రయస్వామి ఆలయంలో ఆదివారం మాహపూజ కార్యక్రమా నికి ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. అదేవిధంగా మండలంలోని గున్ముక్లలో ఆదివారం బతుకమ్మ ఘనంగా నిర్వహించారు. మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మను తయారు చేసి ఆడిపాడారు. అనంతరం నిమజ్జనం చేశారు. అనంతరం బీజేపీ రాష్ట్ర నాయకులు నాగు రావునామాజీ, బాలస్వామి, ఎంపీటీసీ ఉమేష్, గోవర్ధన్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.సర్పంచ్ చంద్రయ్య, శ్రీనివాసులు, అశోక్, తిమ్మయ్య, సవిత్రమ్మ, నర్సింహారెడ్డి, శ్రీనివా స్‌గౌడ్, రామలింగమ్ పాల్గొన్నారు

**మద్దూరు:** మండలంలోని ఆదివారం సద్దుల బతు కమ్మను ఘనంగా నిర్వహించారు. మహిళలు వివి ధరకాలపూలతో బతుకమ్మ అందంగా తయారు చేసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమానికి ఎమ్మె ల్యే పట్నం నరేందర్‌రెడ్డి హాజరైయ్యారు. అనం తరం బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేశారు.

**మరికల్:** మండల కేంద్రంలో ఆదివారం రాత్రి మహిళలు బతుకమ్మ సంబరాలను జరుపుకు న్నారు. ఈ సందర్భంగా బతుకమ్మలను తాయారు చేసి ఆటపాటలాడారు


ధన్వాడలో దీపాలను వెలిగిస్తున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి


కోస్గిలో బతుకమ్మ వేడుకల్లో ఆడిపాడుతున్న మహిళలు, యువతులు

## సామాజిక సేవలో ముందుండాలి



**ఊట్కూర్:** మున్నూరు కాపు కులస్తులు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముం దుండాలని సంఘం జిల్లా నాయకులు డాక్టర్ ఎల్కోటి జనార్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆదివారం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడు తూ.. మున్నురుకాపు కులస్తులు సామాజికం గా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలను ఉన్నత చదువులు చది వించాలని, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థు లకు ఉన్నత చదువులు చదివించేందుకు కుల సంఘం తరపున సహాయ సహకారాలు అంది స్తామని తెలిపారు. అనంతరం గౌరవ అధ్యక్షు డిగా గరిడి నింగిరెడ్డి, అధ్యక్షుడిగా మోట్కార్ ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గరిడి సుధాకర్ రెడ్డి, కోరం వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్‌రెడ్డి, కోశాధికారి దొడ్డి శ్రీనివాస్ సులు, సభ్యులు సీ.మోహన్‌రెడ్డి, తమ్మిరెడ్డి, జగన్నాథ్ రెడ్డిని ఎన్నుకు న్నారు. మోట్కార్ బాల్‌రెడ్డి, నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి, గరిడి జనార్ధన్‌రెడ్డి, విజయకుమార్, మహేష్‌రెడ్డి, తరుణ్ రెడ్డి పాల్గొన్నారు.

# ముమ్మరంగా బీఆర్‌ఎస్ ప్రచారం


కొండాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

**నారాయణపేట:** నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసు కెళ్తున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి మరోసారి అసెంబ్లీకి పంపిద్దామంటూ ఆయన సతీమణి స్వాతి రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఏడో వార్డులో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటుచేసి వేయించి భారీమె జార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ మొనటి జ్యోతి, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అన సూయ, కౌన్సిలర్లు సరిత, బండి రాజేశ్వరి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కన్నాజగదీశ్, నాయకులు బుల్లేట్‌రాజు, మహి మూద్‌అన్సారీ, గట్టు రఘు పాల్గొన్నారు.

**దామరగిద్ద :** బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సం క్షేమ పథకాలతో నియోజకవర్గ అన్ని రంగాల్లో తీర్చిదిద్దు తున్న ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డిని గెలిపించాలని మండల బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. ఆదివారం మండలంలోని మద్దెల్‌బీడ్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బాలప్ప, సుభాష్, గోవింద్, వెంకటప్ప, బస్సప్ప, సాయిలు, చెన్నప్ప పాల్గొన్నారు.

**ధన్వాడ:** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఎదో ఒక రూపంలో పథకలు అదించేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృ షి చేసిందని జిల్లా కోప్షన్ సభ్యులు వాహిద్ అన్నారు. ఆది వారం మండలంలోని హన్మన్‌పల్లి, చర్లపల్లి, దుదుగుతం డా, కొండాపూర్, తొలగుట్టతండా, చికర్లగడ్డతండా, ఆకుమ ర్రితండా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌కు ఓటువేసి రాజేందర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సునిల్‌రెడ్డి, భగవంత్ రెడ్డి, భీంరెడ్డి, సంజీవ్‌రెడ్డి, నాగిరెడ్డి, లక్ష్మణ్‌రావు, వెంక ట్‌రెడ్డి, రాములు, వెంకటయ్య, మాధవరెడ్డి, దామోదర్‌రెడ్డి, అంజియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**మరికల్:** మండలంలోని రాకొండ, మరికల్, అప్పంపల్లి, ఇబ్రహీంపట్నం, మాదావరం, వెంకటాపూర్, ఎలిగండ్ల, పస్పుల తదితర గ్రామాల్లో ఆదివారం బీఆర్‌ఎస్ అభ్యర్థి రాజేందర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు గాదం మల్లేష్, రఘు, రాజేశ్వర్‌రెడ్డి, నరహరి, తిరుప తయ్య, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, రాజేష్, రాజులయ్య తదితరులు పాల్గొన్నారు.


పేటలో ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సతీమణి


దామరగిద్దలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

## క్లుప్తంగా

### బీఎస్పీ కరపత్రాల విడుదల



**నర్వ:** బడుగు బలహీనవర్గాల వ్యక్తి సీఎం కావాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు పుత్ర సేన అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని అంబేడ్కర్ చౌరస్తాలో బీఎస్పీ కరప త్రాలు ఆయన కార్యకర్తలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. గతకొన్ని సంవత్సరాలుగా అగ్రవర్ణాలే ముఖ్యమంత్రిగా పాలన చేస్తూ వచ్చారన్నారు. మన రాష్ట్రంలో బడుగుబలహీన వర్గాలకు చెం దిన వారే ముఖ్యమంత్రిగా ఉండేలా బీఎస్పీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడి ఎన్నిక

**ధన్వాడ:** మండలంలోని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా టాకి రాజన్నను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో సంఘం తరుపున సమావేశం నిర్వహించారు. ఈ మేరకు యువజన సంఘం అధ్యక్షుడిగా టాకి రాజన్న, గౌరవ అధ్యక్షుడిగా చింతన్‌పూవ్వన ర్సింహులు, ఉపాధ్యక్షుడిగా శంకర్, తిర్మలేష్, కోశాధికారిగా బాలయ్య, ఉసెనయ్య, సహాయ కార్యదర్శిగా హన్మంతు, లక్ష్మయ్య, బసంత్, సంయుక్త కార్యదర్శిగా రాములు, భరత్‌కు మార్, వెంకటేష్, బాల్‌రాము, ప్రచార కార్య దర్శి బాలగోపాల్, అధికార ప్రతినిధి బాల్ రాజుతో పాటు మరికొందరని సభ్యులుగా ఎన్నుకున్నట్లు నర్సింహులు తెలిపారు.

### ఎమ్మార్పీఎస్ వాల్ పోస్టర్ విడుదల



**కృష్ణా:** వచ్చేనెల 7న హైదరాబాద్‌లో నిర్వహిం చనున్న విశ్వరూప మహాసభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆదివారం ఎమ్మార్పీఎస్ నాయ కులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నియోజకవర్గ నాయకుడు తేజ మాట్లాడుతూ.. ఈ నెల 30న మక్తల్ పట్టణా నికి మందకృష్ణ మాదిగ వస్తున్నారని, ఆయన పోరాటానికి మాదిగ ఉపకులాల నాయకులు, రాజకీయ నాయకులు తమ మద్దుతు తెలియ జేయాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు హన్మంతు, సంతోష్, ఎల్లప్ప, రమేష్, అంజప్ప, మహిబూబ్, శంకర్‌నాయక్, జిందప్ప, సురేష్, దాసరి రమేష్ పాల్గొన్నారు.

### పేదలకు దుస్తుల పంపిణీ



**మక్తల్:** మండలంలోని గుడిగండ్లలో ఆదివారం లక్ష్మమ్మ, నర్సింహులుగౌడ్ ఆధ్వర్యంలో 30మంది పేదలకు దుస్తులు పంపిణీచేశారు. వారు ఉచిత దుస్తులు పంపిణీ చేయడంపై గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరి, ఎంపీటీసీ లక్ష్మి, ఉపస ర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామస్తులు చంద్రశే ఖర్, తిరుపతయ్య, కురుమయ్య, వడ్ల నర్సిం హులు, శ్రీనివాస్‌గౌడ్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

### ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

**ఊట్కూరు:** రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఎమ్మెల్యే చిట్టెం తనయుడు చానిక్యరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కార్యక ర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, నియో జకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రతి ఓటర్లకు తెలియజేయాలన్నారు. నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా మరోమారు రంగంలోకి దిగిన ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించి మరింత అభి వృద్ధికు బాటలు వేయాలని కోరారు. కార్యక్ర మంలో జెడ్పీటీసీ అశోక్ కుమార్, అరవింద్‌కు మార్, పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మహేష్, కాలీక్, వెంకటేష్‌గౌడ్, మాలకిష్టయ్య, తరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### మిర్చి వెంకటయ్యకు సన్మానం



**నారాయణపేట:** బీజేపీ పట్టణ నూతన అధ్యక్షు డిగా నియమితులైన మిర్చి వెంకటయ్యను ఆదివారం స్థానిక ముదిరాజ్ సంఘం ఆధ్వర్యం లో జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజుతో పాటు నాయకులు శాలువా, పూలమాలతో సన్మానిం చారు. బీజేపీ పార్టీలో ఉంటూ ఎన్నోఏళ్లుగా పార్టీకి సేవ చేస్తునందుకు పట్టణ అధ్యక్షుడిగా నియమించడం అభినందనీయమన్నారు. కార్య క్రమంలో నాయకులు రాము, మల్లేశ్, కొనంగేరి హన్మంతు, గోవిందగేరి లక్ష్మణ్, బసపురం వెంక టేశ్, శంకర్ పాండు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం అందజేత



**నర్వ:** మండల కేంద్రానికి చెందిన కుర్వ సంఘం పెద్ద నర్సింహులు భార్య సరోజమ్మ అనారోగ్యం తో మహబూబ్‌నగర్‌లోని ఎస్‌వీఎస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బం గ్ల స్వాతిలక్ష్మికాంత్‌రెడ్డి దంపతులు ఆస్పత్రికి వెళ్లి సరోజమ్మను పరామర్శించి ఆస్పత్రి ఖర్చుల కోసం రూ. 5వేలు ఆర్థికసాయం అందజేశారు. సరోజమ్మ త్వరగా కొలుకోవాలని కోరారు.

### కాంగ్రెస్‌లో చేరిక..



**కోస్గి:** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పం చ్‌లు శశివర్ధన్‌రెడ్డి, వెంకట్రాములు గౌడ్, రిటైర్డ్ ఎసీపీ రామకృష్ణారెడ్డితోపాటు పలువురు నాయ కులు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుప తిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. గ్రామా నికి చెందిన సుమారు 200మంది కాంగ్రెస్‌లో చేరగా తిరుపతిరెడ్డి కండువాలు వేసి పార్టీలో చేర్చుకున్నారు. ఈ మేరకు ఆదివారం కొడంగ ల్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంలో ఏర్పా టు చేసిన కార్యక్రమంలో గ్రామస్తులు బైక్ ర్యాలీతో వెళ్లి పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్య క్షుడు రఘువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

**మద్దూరు:** మండలంలోని పెదిరిపాడ్ పం చాయతీ పరిధిలోని కోతులగుట్టతాండా వాసులు ఆదివారం నియోజకవర్గ ఇన్‌చార్జి తిరు పతిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అలాగే రెనివట్ల ఉపసర్పంచ్ గడ్డమీది వెంకటప్ప, వార్డు సభ్యులు వెంకటప్ప, తిప్పన్న, పాపయ్య, నర్సప్ప, పార్టీలోచేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, నర్సింహ, నాయకులు లక్ష్మీనారాయ ణరెడ్డి, వైస్ ఎంపీపీ వెం కట్‌రెడ్డి, సం జీవ్, రమేష్ రెడ్డి, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.